AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.47/2021/SP/TS** **Date: 28-10-2021**

# సనాతన సారథి చందాదారులను ప్రోత్సహించుట

జిల్లా అధ్యక్షులు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ఆత్మీయ సాయిరాం!

సత్య ధర్మ శాంతి ప్రేమల ద్వారా మానవ జాతి సామాజిక, నైతిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి అర్పితమైన మాసపత్రిక సనాతన సారథిని ప్రశాంతినిలయం నుండి ప్రతినెలా స్వామివారి దివ్యప్రసాదంగా తమ గృహాలలో అందుకోవడం ఒక అద్భుత ఆశీర్వాదముగా భక్తులంతా భావిస్తారు.

తమ దివ్య హస్తాలతో 1958వ సంవత్సరము ఫిబ్రవరి 16వ తేదీ శివరాత్రి పర్వదినమునాడు ప్రారంభించినప్పుడు స్వామివారు, "నేటి నుండి మన “సనాతన సారథి” వేద, శాస్త్ర, ఉపనిషత్తులను సైన్యముతో అక్రమ, అసత్య, అనాచారములను, అహంకారులను హతమార్చ బయలు దేరినది. ఈ “సారథి” లోకక్షేమమునకు పోరాడి, జయభేరి మ్రోగించి జనుల ఆనందమునకు ఆధారమగుగాక! అని శంఖారావం పూరించారు.

ఇట్టి సనాతన సారథి మాసపత్రిక రాష్ట్రములోని ఇంటింటికీ చేరేలా ప్రోత్సహించవలసిన గురుతర బాధ్యత మనందరిపై ఉన్నది.

జిల్లాలో కొత్త చందాదారులను ప్రోత్సహించడం, చందా గడువు పూర్తి అయి వివిధ కారణాల వలన రెన్యూవల్ చేసుకోనివారికి తిరిగి రెన్యూవల్ చేయించడం, ఉన్నవారు కొనసాగేలా చూడడం జిల్లా అధ్యక్షుల, జిల్లా ఆధ్యాత్మిక విభాగ సమన్వయకర్తల బాధ్యతగా గుర్తించి వెంటనే కార్యోన్ముఖులై ప్రతి సమితి నుండి కనీసం **50** మంది చందాదారులుగా ఉండేలా తగు ప్రయత్నము చేయగలరు. రాష్ట్ర ఆధ్యాత్మిక విభాగ సమన్వయ కర్తలు అన్ని జిల్లాలను ఈ విషయంలో ప్రోత్సహించాలని సూచన.

"సనాతన సారథి స్వామివారికి భక్తునికి మధ్య వారధి"

ప్రేమతో,
సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్